# శ్రీరామ నవమి వేడుకల్లో

# మహా అన్నదానం






**తొలి అక్షరం/నర్సింహులపేట, మార్చి 27:** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మండల యూత్ ఉపాధ్యక్షుడు ఓరుగంటి శ్రీకాంత్ రజక, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ అన్నంగి నరేష్ పేర్కొన్నారు. శు క్రవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భం గా శ్రీ సీతారామ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాసమల్ల మల్లేష్, నాయకులు గండి వెంకన్న, గంగదరి సత్తయ్య, నవీన్, గొట్టిముక్కల మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, వార్డ్ సభ్యులు కొత్త వెంకటయ్య, కేతమ్మ సుబ్బారావు, సత్తిరెడ్డి, బత్తిని శీను తదితరులు పాల్గొన్నారు.